అమృత్ తెలంగాణ
తెలుగు దిన పత్రిక
సంపుటి: 01 సంచిక : 234. ఎడిటర్: సింగిడి అమృత్ తెలంగాణ గురువారం.05.06.2025 పేజీలు:4, వెల:రూ.1.00

## రెండు దశలుగా కులగణన

న్యూఢిల్లీ : అమృత్ తెలంగాణ: దేశంలో కులగణనను రెండు దశలుగా నిర్వహించాలని కేంద్రం భావిస్తోంది. దీనితోపాటు జనగణనను సైతం చేపట్టాలని చూస్తోంది. 2026 అక్టోబర్ 1 నుంచి చేపట్టే తొలి దశలో జమ్మూ కాశ్మీర్, లడఖ్, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్‌లలో నిర్వహించనున్నారు. మంచు ప్రభావం ఉన్న ఈ ప్రాంతాల్లో తొలుత ఈ సర్వే నిర్వహించాలని నిర్ణయించింది. రెండో దశను 2027 మార్చి 1 నుంచి చేపట్టాలని ప్రభుత్వం యోచిస్తున్నది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం బుధవారం నిర్ణయించింది. 2027 మార్చి 1 నుంచి రెండో దశలో చేపట్టే కులగణనకు సంబంధించిన అధికారిక గెజిట్‌ను ఈనెల 16న కేంద్రం విడుదల చేసే అవకాశమున్నదని కేంద్రహొం మంత్రిత్వశాఖ స్పష్టం చేసింది. దేశంలో సామాజిక న్యాయం, సంక్షేమ విధానాలు, రాజకీయ ప్రాతినిధ్యం తదితర అంశాలను పరిగణలోకి తీసుకొనేందుకు ఈ కులగణన చేపట్టాలనే వాదన చాలా కాలంగా దేశంలో బలంగా వినిపిస్తోంది.

## విషాదంగా మారిన విజయం

బెంగళూరు :అమృత్ తెలంగాణ: విజయోత్సవ సభ కాస్తా విషాదంగా మారింది. 18 ఏండ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ మంగళవారం జరిగిన ఐపీఎల్ ఫైనల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) విజయం సాధించిన నేపథ్యంలో ఆ బృందాన్ని సన్మానించడానికి కర్నాటకలోని బెంగళూరు చిన్నస్వామి స్టేడియంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆ సన్మాన కార్యక్రమానికి వచ్చే తమ అభిమాన ఆటగాళ్లను చూసేందుకు వేలాదిగా అభిమానులు, ప్రజలు స్టేడియానికి పోటెత్తారు. స్టేడియం గేట్లు తెరవగానే ఒక్కసారిగా లోపలికి వెళ్లడానికి ప్రయత్నించారు. దీంతో తోపులాట మొదలైంది. జనాన్ని అదుపు చేయడానికి పోలీసులు లాఠీచార్జి కూడా చేయాల్సిన పరిస్థితి తలెత్తింది. ఇది తొక్కిసలాటకు దారి తీసింది. ఈ విషాద ఘటనలో ఆరేండ్ల బాలికతో సహా 11మంది మృతి చెందగా, 47మంది గాయపడ్డారని అధికారులు చెప్పారు. కాగా, మృతుల సంఖ్య పెరిగే అవకాశముందని భయపడుతున్నారు.తొక్కిసలాట జరిగిన ప్రాంతం వద్ద హృదయ విదారక దృశ్యాలు కనిపిస్తున్నాయి. చెప్పులు చెల్లాచెదురుగా పడివున్నాయి.

# నిరంతర ప్రక్రియగా ఇందిరమ్మ ఇండ్లు

ఖమ్మం : అమృత్ తెలంగాణ: అర్హులైన నిరుపేదలకు దశల వారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని, ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీలోని టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో బుధవారం ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందుకున్న లబ్ధిదారుల ముఖాల్లో ఆనందం చూస్తుంటే తాను భావోద్వేగానికి లోనవుతున్నానని అన్నారు. ప్రజలకు ఉపయోగపడే పని చేస్తే వారి నుంచి వచ్చే స్పందన అద్భుతంగా ఉంటుందని చెప్పారు. గత పాలకులు ఎమ్మెల్యే నివాసాలు, ప్రభుత్వ భవనాల మీద పెట్టిన శ్రద్ధ.. పేద ప్రజల ఇండ్లపై పెట్టలేదన్నారు. పేద ప్రజల సొంతింటి కల సాకారం కోసం రూ.22,500 కోట్లను ప్రజా ప్రభుత్వం ఈ ఏడాది కేటాయించిందని తెలిపారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా పేదల సంక్షేమమే ఎజెండాగా పాలన కొనసాగిస్తున్నామని అన్నారు. గుడిసెలో ఉంటున్న నిరుపేదలకు మొదటి విడతలో ప్రభుత్వం ఇండ్లు మంజూరు చేస్తోందని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని పారదర్శకంగా అమలు చేయాలని, ఎక్కడా లంచాలకు ఆస్కారం లేకుండా ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇండ్లు, చెంచులకు పూర్తి స్థాయిలో మంజూరు చేస్తున్నట్టు వివరించారు. 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తోందని అన్నారు. ప్రస్తుతం ప్రజలకు అందించే ఇండ్లు మొదటి విడత మాత్రమేనని, ప్రతి సంవత్సరం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ఉంటుందన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీలో ప్రస్తుతం 520 మందికి ఇండ్లు మంజూరు చేసినట్టు చెప్పారు. ఇంకా అర్హులున్నారని, వారికీ ఇస్తామని తెలిపారు. నాణ్యమైన ఇండ్ల



నిర్మాణంపై జిల్లా స్థాయి అధికారి నుంచి పంచాయతీ కార్యదర్శి వరకు శిక్షణ ఇచ్చామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ చెప్పారు. పైలెట్ ప్రాజెక్టు క్రింద ముందస్తుగా ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి ఇప్పటి వరకు 50 ఇండ్లు పూర్తి చేశామని, 500 ఇండ్లు వివిధ దశల్లో ఉన్నట్టు తెలిపారు. ఇంటి నిర్మాణ పురోగతి ఆధారంగా లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు ప్రభుత్వం గ్రీన్ ఛానల్ ద్వారా విడుదల చేస్తున్నదని అన్నారు. ఖమ్మం జిల్లాలో మొదటి విడతలో 17 వేలకు పైగా లబ్ధిదారులకు ఇండ్లు మంజూరు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్, ఆర్డీఓ నరసింహారావు, ఏదులాపురం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, ఖమ్మం రూరల్ తహసీల్దార్ రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# రాజకీయ ఉనికి కోసమే కవిత పోరాటం

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: రాజకీయ ఉనికి కోసమే ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పోరాటం చేస్తున్నారని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. బీఆర్ఎస్‌లో నెలకొన్న గొడవలు టీ కప్పులో తుఫాన్ లాంటివని ఆయన చెప్పారు. అనివార్య కారణాలతో మంత్రులతో ముఖాముఖి కార్యక్రమాన్ని బుధవారం హైదరాబాద్‌లోని ఇందిరాగాంధీభవన్‌లో మంత్రి పొన్నం తిరిగి కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ కార్యకర్తల నుంచి పలు విజ్ఞప్తులను స్వీకరించారు. కొన్ని సమస్యలపై వెంటనే స్పందించారు. అధికారులతో మాట్లాడి ఆ సమస్యకు పరిష్కారం చూపించారు. ఇందిరమ్మ ఇండ్లు, ఉపాధి, భూసంబంధ సమస్యలు, ఉద్యోగ బదిలీలుఇలా అనేక సమస్యలను ప్రజలు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. టీపీసీసీ అధ్యక్షులు మహేష కుమార్‌గౌడ్, ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్



సూచనల మేరకు ప్రభుత్వం ప్రజా సమస్యలను తెలుసుకుని పరిష్కారం కోసం ముఖాముఖి కార్యక్రమం పున:ప్రారంభించామన్నారు. ప్రజాభవన్ లో ప్రజాసమస్యలకు సంబంధించిన విజ్ఞప్తులను తీసుకుంటూనేగాంధీభవన్‌లో కార్యకర్తలు, నాయకుల సమస్యలను తెలుసుకుంటున్నామని వివరించారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి కృషి చేసిన కార్యకర్తల సమస్యలను పట్టించుకోవాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉందన్నారు. అందులో భాగంగా నాయకులు, కార్యకర్తలతో మంత్రులు ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఇందరమ్మ ఇండ్లు పెద్ద ఎత్తున నిర్మింస్తున్నామని చెప్పారు. మంత్రి పొన్నం ప్రభాకర్ నిర్వహించిన 'ముఖాముఖి' కార్యక్రమానికి కార్యకర్తలు భారీగా తరలివచ్చారు.

# అంగన్‌వాడీ కేంద్రాల్లో 25 శాతం అడ్మిషన్లు పెంచాలి

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: అంగన్‌వాడీ కేంద్రాల్లో 25 శాతం అడ్మిషన్లు పెంచేలా ప్రతి అంగన్‌వాడీ టీచర్, హెల్పర్ కృషి చేయాలని మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ(సీతక్క) పిలుపునిచ్చారు. త్వరలో 14 వేల అంగన్‌వాడీ సిబ్బంది పోస్టులను భర్తీ చేస్తామని ప్రకటించారు. ఇప్పటికే మినీ అంగన్‌వాడీలకు ప్రధాన టీచర్లుగా ప్రమోషన్లు కల్పించామనీ, రిటైర్డ్ బెనిఫిట్స్ ప్రకటించామని గుర్తుచేశారు. జీపీ సిబ్బందికి మాదిరిగానే అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల జీతాలను గ్రీన్ ఛానల్‌లో అందించేందుకు కృషి చేస్తానని హామీనిచ్చారు. బుధవారం రాజేంద్రనగర్‌లోని తెలంగాణ గ్రామీణాభివృద్ధి సంస్థలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మేదో మథన సదస్సు- 2025 నిర్వహించారు. అందులో ఏర్పాటు చేసిన స్టాళ్లను మంత్రి సీతక్క పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారుల అభ్యాసం కోసం వినూత్నంగా రూపొందించిన టీచింగ్ మెటీరియల్ స్టాల్‌ను పరిశీలించి అభినందించారు. మహిళా సంఘాల ద్వారా మెటీరియల్‌ను రూపొందించి ప్రతి అంగన్‌వాడీ కేంద్రానికి పంపిణీ చేస్తామని హామీనిచ్చారు. అంగన్వాడీ చిన్నారులకు పంపిణీ చేసే స్నాక్స్, బాలామృతాన్ని రుచిచూశారు. బాలామృతాన్ని ప్యాకెట్లలలో కాకుండా బాక్సుల్లో ఇవ్వాలని ఆదేశించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆదిలాబాద్ జిల్లా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్‌లోని ఆదివాసీల ఆహారాన్ని ఇష్టంగా తిన్నారు. మంత్రి వెంట టీజీ ఫుడ్స్ ఛైర్మెన్ ఎంఎ ఫహీం, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, డైరెక్టర్ కాంతి వెస్లీ, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ప్రీస్కూల్ వీడియోను విడుదల చేశారు. అనంతరం సదస్సులో మంత్రి సీతక్క మాట్లాడుతూ.. స్కూళ్లలో మాదిరిగానే అంగన్‌వాడీ కేంద్రాల్లో బెల్ కొట్టాలని సూచించారు. దాని ద్వారా చిన్నారుల్లో క్రమశిక్షణ, ఉత్సాహం పెరుగుతాయనీ, సిబ్బంది సకాలంలో డ్యూటీకి వచ్చేందుకు దోహదపడుతుందని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో అందిస్తున్న విద్య, ఆరోగ్య భద్రతను మెరుగుపరుచుకునే లక్ష్యంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. వాటిని అక్షర



జ్ఞానానికి, పోషకాహారానికి, ఆరోగ్యానికి, ఆటవిడుపునకు వికాస కేంద్రాలుగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ప్లేస్కూళ్లకు దీటుగా అంగన్‌వాడీలను తీర్చిద్ది తల్లిదండ్రులపై భారాన్ని తగ్గిస్తామని హామీనిచ్చారు. చిన్నారుల చదువు, సౌకర్యం, ఆటవిడుపు కోసం 57 రకాల వస్తువులను అంగన్‌వాడీలకు సరఫరా చేస్తున్నామని తెలిపారు. తల్లిదండ్రులకు నమ్మకం కలిగించేలా సిబ్బంది పనిచేయాలని సూచించారు. లబ్ధిదారులకు అందిస్తున్న కోడిగుడ్ల విషయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కేంద్రాల్లో గర్భిణీలు, బాలింతలు కూర్చునేందుకు వీలుగా బెంచీలను సరఫరా చేస్తామని ప్రకటించారు. అంగన్‌వాడీ టీచర్లకు అధునాతమైన మొబైల్ ఫోన్లను అందిస్తామని హామీనిచ్చారు. చిన్నారులకు మరింత పౌష్టికారాన్ని అందించడంలో భాగంగా వారానికి రెండు సార్లు ఎగ్ బిర్యానీ వడ్డించేలా మెనూ మారుస్తామని తెలిపారు. ఇందిరమ్మ అమృతం పథకం ద్వారా కౌమార బాలికలకు పోషకాలతో కూడిన చిక్కీలను పంపిణీ చేస్తున్నామన్నారు. బాల్య వివాహాలను పూర్తిస్థాయిలో అరికట్టేలా మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది పని చేయాలని ఆదేశించారు.

# రాజకీయ దురుద్దేశంతోనే కేసీఆర్‌కు నోటీసులు

ముషీరాబాద్ : అమృత్ తెలంగాణ: రాజకీయ దురుద్దేశంతోనే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం నోటీసులు జారీ చేయించిందని, మెఘా కృష్ణారెడ్డిని కమిషన్ ఎందుకు పిలవడం లేదని ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షులు కవిత ప్రశ్నించారు. కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు జారీ చేయడాన్ని నిరసిస్తూ తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు ధర్నాచౌక్ వద్ద ఆమె మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయితే 35 శాతం తెలంగాణ భూభాగానికి నీళ్లు అందిస్తుందని తెలిపారు. కాంగ్రెస్ నాయకులకు కలలో కూడా అంతపెద్ద ప్రాజెక్టును కట్టాలన్న ఆలోచన రాదన్నారు. దాదాపు 40 లక్షల ఎకరాలకు నీళ్లు అందించే ఈ ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని విమర్శించారు. గతంలో కాంగ్రెస్ హయాంలో జలయజ్ఞం పేరుతో ధనయజ్ఞం చేసి.. 90 శాతం పనులను మెఘా కృష్ణారెడ్డి కంపెనీకి ఇచ్చారని అన్నారు. అదే మెఘా కృష్ణారెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టులో 15 పంప్‌హౌజ్ పనులు చేశారనీ, ఆయన్ను కమిషన్ ముందుకు పిలిచే ధైర్యం రేవంత్‌రెడ్డికి లేకపోవడం సిగ్గుచేటని అన్నారు.

90 శాతం పంప్‌హౌజ్‌ల పనులు




చేసిన కాంట్రాక్టర్‌ను ఎందుకు వదిలేశారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. లక్ష కోట్ల అవినీతి జరిగిందని రేవంత్ రెడ్డి దుష్ప్రచారం చేస్తున్నారని, కానీ ఆ ప్రాజెక్టు కట్టిందే దాదాపు రూ.80,000 కోట్లతో అని తెలిపారు.ఏపీ ప్రభుత్వం చేపడుతున్న బనకచర్ల ప్రాజెక్టును సీఎం రేవంత్‌రెడ్డి ఎందుకు వ్యతిరేకించడం లేదని ప్రశ్నించారు. గోదావరి–పెన్నా అనుసంధానం పేరిట నీటి తరలింపును తక్షణమే అడ్డుకోవాలని, ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కేంద్రానికి లేఖ రాయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రం నుంచి బీజేపీ తరపున 8 మంది ఎంపీలు, 8 మంది ఎమ్మెల్యేలు ఉన్నా కేంద్రం నుంచి రాష్ట్రానికి ఏమీ తేవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

బీజేపీలో ఉన్న ఒకే ఒక్క తెలంగాణ ఉద్యమ బిడ్డ ఈటల రాజేందర్ కూడా మాట్లడకపోవడం శోచనీయమన్నారు. బనకచర్ల ప్రాజెక్టును ఆపే ప్రయత్నం చేసే బాధ్యతను, అలాగే కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హౌదా తీసుకొచ్చే బాధ్యతను ఆయన తీసుకోవాలని కోరారు.

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కూలిపోతే ఎన్‌డీఎస్ఏ ఏం చేస్తున్నది? కేంద్ర ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదు ? వీటన్నింటితో కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కయ్యాయని స్పష్టమైంది" అని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో జాగృతి ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి, ఉపాధ్యక్షులు దాస్యం విజయభాస్కర్, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు శ్రీధర్‌రావు, యువజన రాష్ట్ర అధ్యక్షులు సంపత్‌గౌడ్, మహిళా రాష్ట్ర అధ్యక్షులు మరిపెల్లి మాధవి, విద్యార్థి రాష్ట్ర అధ్యక్షులు రాము యాదవ్, జాగృతి నాయకులు అప్పాల నరేందర్ యాదవ్, జాగృతి ఇటలీ అధ్యక్షులు తానింకి కిషోర్ యాదవ్, పబ్బోజు విజేందర్, ఈగ సంతోష్, అర్చన సేనాపతి, మాడ హరీశ్ రెడ్డి, లలిత యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రగడ్డ మానసిక ఆస్పత్రి ఘటనపై మంత్రి సీరియస్

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: ఎర్రగడ్డ మానసిక ఆస్పత్రిలో ఫుడ్ పాయిజన్ ఘటనలో మొత్తం 392 మంది రోగులకుగాను 92 మంది వాంతులు, విరేచనాలతో అస్వస్థతకు గురైనట్టు నిర్ధారించారు. ఇప్పటికే ఒకరు మృతి చెందిన విషయం తెలిసిందే. 18 మందికి ఉస్మానియా జనరల్ ఆస్పత్రిలో మెరుగైన చికిత్స అందిస్తున్నారు. మిగతా 74 మంది ఎర్రగడ్డ మానసిక ఆస్పత్రిలోనే ఉస్మానియా జనరల్ ఆస్పత్రి నుంచి వచ్చిన వైద్య బృందం పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నారు. ఘటనపై ఉన్నతాధికారులు విచారణ ప్రారంభించారు. బుధవారం ఉదయం వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆస్పత్రిని సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఫుడ్ పాయిజన్ అయిన సమయంలో డ్యూటీలో ఉన్న ఇన్‌చార్జి సివిల్ సర్జన్ ఆర్ఎంఓ డాక్టర్ పద్మజను విధుల నుంచి తొలగించి ఆమెను డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ వెల్ఫేర్‌లో రిపోర్టు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఉస్మానియా జనరల్ ఆస్పత్రి సివిల్ సర్జన్ ఆర్ఎంఓ డాక్టర్ బి.శంకర్‌కు ఎర్రగడ్డ మానసిక ఆస్పత్రి ఇన్‌చార్జి సివిల్ సర్జన్ ఆర్ఎంఓగా బాధ్యతలు అప్పగించారు. కాంట్రాక్టర్ జి.జైపాల్‌రెడ్డి నిర్లక్ష్యం కారణంగానే ఫుడ్ పాయిజన్ జరిగినట్టుగా గుర్తించి ఆస్పత్రిలో డైట్ కాంట్రాక్టును రద్దు చేసి చెస్ట్ ఆస్పత్రి డైట్ కాంట్రాక్టర్‌కు తాత్కాలికంగా అప్పగించారు.

సూపరింటెండెంట్‌పై మంత్రి సీరియస్

ఎర్రగడ్డ మానసిక ఆస్పత్రిలో ఫుడ్ పాయిజన్ ఘటనపై వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సీరియస్ అయ్యారు. ఆస్పత్రిని సందర్శించిన మంత్రి సిబ్బందితో మాట్లాడి ఫుడ్ పాయిజన్ ఘటనపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అనితపై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్పెషల్ ఫుడ్ వల్లే రోగులు అస్వస్థతకు గురయ్యారని మంత్రి చెప్పారు. వెంటనే డైట్ కాంట్రాక్టర్ కాంట్రాక్ట్‌ను రద్దు చేయాలని సూపరింటెండెంట్ ను ఆదేశించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ప్రత్యేక ఫుడ్ వల్లే రోగులు అస్వస్థతకు గురైనట్టు ప్రాథమికంగా గుర్తించినట్టు మంత్రి వెల్లడించారు. డైట్‌లో స్వీట్ ఏర్పాటు చేయడం వల్లే ఇలా జరిగి ఉండొచ్చని భావిస్తున్నామన్నారు. ల్యాబ్ రిపోర్టు వచ్చిన అనంతరం కారణాలను పూర్తి స్థాయిలో వెల్లడిస్తామని చెప్పారు. ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న 18 మంది రోగుల పరిస్థితి నిలకడగా ఉందని తెలిపారు. ఈ ఘటనలో మృతి చెందిన కిరణ్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించామనీ, ల్యాబ్ రిపోర్ట్‌ల ఆధారంగా త్వరలోనే వివరాలు వెల్లడిస్తామని అన్నారు. మానసిక వైద్యశాలలో అస్వస్థతకు గురైన విషయం తెలిసిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఐదుగురు సభ్యులతో కూడిన కమిటీని వేసి పరిస్థితిని పర్యవేక్షిస్తుందని




వెల్లడించారు. ప్రజలకు వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే ఏ స్థాయి ఉద్యోగులైనా చర్యలు తీసుకునేందుకు ఉపేక్షించబోమని మంత్రి హెచ్చరించారు.

ఫుడ్ పాయిజనా..? కలుషిత నీరా..?


రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈ నెల 2న ఎర్రగడ్డ మానసిక ఆస్పత్రిలో చక్కెర పరమాన్నం చేశారు. దీంతోపాటు అన్నం, కూర, అరటి పండ్లు, గుడ్లను కూడా రోగులకు వడ్డించారు. ఆస్పత్రిలో నల్లా నీటిని ఆర్వో ప్లాంట్లకు పంపి వాటి ద్వారా రోగులకు సరఫరా చేస్తున్నారు. స్టీలు బిందెల్లో పట్టిన ఆ నీటిని రోగులు గ్లాసులతో ముంచుకుని తాగుతుంటారు. ఈ రెండు నమూనాలను ఉస్మానియా జనరల్ ఆస్పత్రి నుంచి వచ్చిన మైక్రోబయాలజీ బృందం సేకరించి పరీక్షల నిమిత్తం ఐపీఎంకు పంపించింది. కాగా ఈ ఘటనకు ఫుడ్ పాయిజనా..? కలుషిత నీరు తాగడమా..? అనే కోణంలో విచారణ చేస్తున్నారు.

జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో విచారణ : మంత్రి పొన్నం ప్రభాకర్

ఎర్రగడ్డ మానసిక ఆస్పత్రిలో కలుషిత ఆహార ఘటనపై హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ ఒక ప్రకటనలో తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పర్యవేక్షణలో ఉన్నతాధికారులతో విచారణ జరిపించి ఈ ఘటనకు కారణమైన వారిపై చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఫుడ్ కాంట్రాక్టర్ కాంట్రాక్ట్ రద్దు చేసినట్టు తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని, మంత్రి దామోదర రాజనర్సింహ వైద్యులతో మాట్లాడుతూ పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. అస్వస్థతకు గురైన వారికి నాణ్యమైన వైద్యం అందిస్తున్నామని, ప్రస్తుతం వారి ఆరోగ్యం నిలకడగా ఉందని, ఎక్కడా ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూసుకుంటున్నామని చెప్పారు.

# ఆటోమేటెడ్ జనరేటర్లను సమకూర్చుకోవాలి

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: జనరేటర్ సౌకర్యం లేని ఆస్పత్రుల్లో ఆటోమేటెడ్ జనరేటర్లను సమకూర్చుకోవాలనీ, విద్యుత్ నిర్వహణ కోసం తాత్కాలిక పద్ధతిలో ఎలక్ట్రికల్ ఇంజినీర్లను నియమించుకోవాలని వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఉన్నతాధికారులను ఆదేశించారు. బుధవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ప్రభుత్వ ఆస్పత్రుల్లో నిరంతర విద్యుత్తు సరఫరాపై ఆయన ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రిలో అత్యవసర వైద్య సేవలకు అంతరాయం కలగకుండా నిరంతరం విద్యుత్తు సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని దిశా నిర్దేశం చేశారు. ప్రస్తుతం ఉన్న విద్యుత్ ఉత్పత్తి జనరేటర్‌ల పనితీరు వాటి సామర్థ్యంపై చర్చించారు. విద్యుత్ సరఫరాకు అవసరమైన అత్యవసర పరికరాలను, సామాగ్రిని అందుబాటులో ఉంచుకోవాలని మంత్రి సూచించారు. జిల్లాలో ప్రభుత్వ ఆస్పత్రిలో నిరంతరం విద్యుత్తు



సరఫరా జరిగేలా జిల్లా వైద్య శాఖ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు సమన్వయం చేసుకోవాలని కోరారు.

కోవిడ్ కిట్లనూ కొనుగోలు చేయాలి

వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధుల నిర్మూలనకు ముందస్తు చర్యలు తీసుకోవాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యాలతో పాటు కోవిడ్ టెస్ట్ కిట్స్‌ను, అవసరమైన మందులను కొనుగోలు చేయాలని టీజీఎంఎస్ఐడీసీ అధికారులను మంత్రి ఆదేశించారు. అధికారులు సమన్వయం చేసుకుని పారిశుధ్యతపై ప్రత్యేక దృష్టి సాధించాలన్నారు. రాష్ట్రంలో సీజనల్ వ్యాధుల నిర్మూలనకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్రంలో మందుల కొరత లేకుండా అవసరానికి తగినట్టు కొనుగోలు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో రాష్ట్ర వైద్యారోగ్య శాఖ ప్రభుత్వ కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా చొంగ్తు, ఎస్పీడీసీఎల్ ఎండీ ముష్రఫ్ అలీ, ఎన్పీడీసీఎల్ ఎండీ వరుణ్‌రెడ్డి, టీజీఎమ్మెస్ఐడీసీ ఎండీ ఫణిందర్ రెడ్డి, కాళోజి నారాయణరావు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ నందకుమార్ రెడ్డి, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ నరేంద్ర కుమార్, టీవీవీపీ కమిషనర్ డా. అజరుకుమార్ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేసిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి



భూమి పూజ చేసిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : మావల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఎంపిడివో శంకర్ భూమిపూజ చేసి పనులను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు ఎంబడి గంగాభవాని కి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ AE సౌమ్య , మావల EO దుర్గయ్య, తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి లు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా సొంతింటి కల సాకారం అవుతున్న నేపథ్యంలో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ, తమకు అందించిన మంజూరు పట్ల ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలన్నింటిని నేరవేరుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళ్తుందని శ్రీకాంత్ రెడ్డి అన్నారు. లబ్ధిదారులు ఇంటిని నిర్మించుకొని ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ పథకం ద్వారా ప్రభుత్వం పేదలకు గృహ నిర్మాణంలో చేయూత అందించడాన్ని నాయకులు అభినందించారు. శ్రీకాంత్ రెడ్డి వెంట మావల మండల అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, కో ఆప్షన్ మెంబర్ రహీం ఖాన్ ఇందిరమ్మ కమిటీ మెంబర్స్ దొగ్గలి ప్రమీల, రోడ్డ నారాయణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రేండ్ల రాజన్న, వేరే నడిపి గంగారెడ్డి, సుంకరి నవీన్ ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# వలిమా (రిసెప్షన్)కు హాజరైన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్



అమృత్ తెలంగాణ న్యూస్ : సిరికొండ మండలంలోని గ్రామానికీ చెందిన షేక్ పాషా కొడుకు వలిమా (రిసెప్షన్) ఇచ్చోడ పట్టణ కేంద్రంలోని షార్ప్ గార్డెన్ లో ఘనంగా జరిగింది ఈ వేడుకకు హాజరై ఆశీర్వదించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ అయన నాయకులు పాల్గొన్నారుబి

# పథకాల అమలుకు ఆన్లైన్ డాటా కీలకం :- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా వైద్యాధికారి నరేందర్ రాథోడ్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : ఆదిలాబాద్ :- వైద్య ఆరోగ్య శాఖ ద్వారా అమలు చేస్తున్న పథకాల వివరాలు ఆన్లైన్లో నమోదు చేస్తున్న డాటా ఎంతో కీలకమని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ అన్నారు. బుధవారం డిఎంహెచ్ఓ కార్యాలయ సమావేశం మందిరంలో లెప్రసీ విభాగానికి సంబంధించిన నికుస్ట్ పోర్టల్లో కుష్టు వ్యాధిగ్రస్తుల డాటా నమోదు చేయడంపై డాటా ఎంట్రీ ఆపరేటర్లకు, లెప్రసీ నోడల్ పర్సన్ లకు శిక్షణను ఇచ్చారు. ఈ శిక్షణను ప్రారంభించిన డి ఎం ఎం హెచ్ ఓ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో అమలు చేస్తున్న ఆరోగ్య పథకాల వివరాలు నిర్దేశిత సమయంలో ఆన్లైన్లో పొందుపరచాలని సిబ్బందికి సూచించారు. ఆన్లైన్లో పొందుపరిచిన గణాంకాల ఆధారంగానే రాష్ట్రస్థాయిలో పథకాలను మరింత మెరుగు పరిచేందుకు చర్యలు చేపట్టే అవకాశం ఉందన్నారు. తద్వారా రోగులకు మరింత మెరుగైన సేవలు అందే అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు. కుష్టు వ్యాధిగ్రస్తుల వివరాలను సకాలంలో ప్రతి నెల ఆన్లైన్ పోర్టల్లో నమోదు చేయాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. లెప్రా ఇండియా రాష్ట్ర ప్రాజెక్టు అధికారి కామేశ్వరరావు, రాష్ట్ర శిక్షణ ప్రతినిధి నరసింహస్వామి శిక్షణను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ పారామెడికల్ అధికారులు వామన్ రావు,రమేష్, ఆయా పీహెచ్సీల నోడల్ పర్సన్లు, డాటా ఎంట్రీ ఆపరేటర్లు పాల్గొన్నారు.

# పేదల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

## బోథ్ నియోజకవర్గం ఇన్చార్జి ఆడే గజేందర్



భూమి పూజ చేసిన ఆడే గజేందర్

అమృత్ తెలంగాణ న్యూస్ : సిరికొండ మండలోని పొన్న,సొంపల్లి, గ్రామమాలో రెండవ విడత ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బోథ్ నియోజకవర్గ ఇన్చార్జి ఆడే గజేందర్ గారు, ఇచ్చోడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంరం సత్యవతి కోటేశ్వర్ AMC వైస్ చైర్మన్ చౌహాన్ శేషారావు వచ్చి లబ్ధిదారుల ఇండ్ల పనులను ప్రారంభించారు తర్వాత వారు మాట్లాడుతూ పేదల అభివృద్దె ప్రభుత్వ లక్ష్యమని ఇల్లు లేనటువంటి పేద ప్రజలకు మరియు బడుగు బలహీన వర్గాలను అందరిని ప్రభుత్వ అదుకుంటుందని తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో , మండల అధ్యక్షులు షేక్ ఇమామ్, నియోజకవర్గ SC సెల్ అధ్యక్షులు కొత్తూరి లక్ష్మణ్, బోథ్ నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు ముస్తఫా ,బోథ్ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు, బద్దం పోత రెడ్డి, సిరికొండ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సంజీవ్, ఇచ్చోడ మండలం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు క్రాంతి కిరణ్,EX MPTC మాధవ్ పటేల్, మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు నవీన్, సీనియర్ నాయకుడు షేక్ ఇమామ్,పంచాయతీ కార్యదర్శి, అరుణ్ కుమార్, MD రంజాన్, లక్ష్మణ్,మల్లేష్, ఈశ్వర్, కిషన్ పటేల్, మూణేశ్వర్, సదానందం, సతిష్,మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పార్టీ శ్రేణులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు,యువకులు,పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయడం జరిగింది...

# ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన GO.NO.49తో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలి ఆదివాసులకు తీవ్ర అన్యాయం జరుగుతుంది..... మాజీ ఎంపి సోయం.బాపూ రావ్



వినతి పత్రం ఇస్తున్న దృశ్యం

అమృత్ తెలంగాణ హైదరాబాద్ న్యూస్ రాష్ట్ర సచివాలయంలో ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి సీతక్క మర్యాద పూర్వకంగా కలిసి ఇటీవల కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన జీవో 49 వల్ల అడవులను నమ్ముకొని బ్రతికే ఆదివాసులును పక్కన ఉన్న మహారాష్ట్ర నుండి ఏనుగులు, పులులు వస్తున్నాయి అని వాటి సంరక్షణ కోసం అడవికి దూరం చెయ్యాలనే కుట్రలు చేస్తుంది అని పులులకు, ఏనుగులకు రక్షణ ఇచ్చే అటవీ అధికారులు మనుషులకు రక్షణ ఎందుకు ఇవ్వడం లేదని జీవో 49ను చూపించి అటవీ అధికారులు ఆదివాసులను అడవుల నుండి తొలగించే కుట్రలు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేస్తుందని బీజేపీ ప్రభుత్వం తీసుకు వచ్చిన జీవో 49 వల్ల ఆదివాసులను వారి వ్యవసాయ భూములను సాగుచేయకుండా, టైగర్ జోన్ల, కంజర్వేషన్, రిజర్వుడు అటవీ ప్రాంతాల పేరుతో సిర్పూర్, కాగాజ్ నగర్ ఆసిఫాబాద్ నియోజకవర్గంలో దాదాపు 250 గ్రామాల్లోని ఆదివాసులను అడవుల నుండి వెళ్లగొట్టేందుకు కుట్రలు చేస్తున్నారు అని మాజీ ఎంపి సోయం.బాపూ రావ్ జిల్లా ఇంచార్జ్ మంత్రి సీతక్క దృష్టికి తీసుకు వచ్చారు ఆదిలాబాద్ ఇంచార్జ్ మంత్రి సీతక్క మాట్లాడుతు ఈ జీవో నెంబర్ 49తో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేస్తున్న దమనఖాండను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికీ తీసుకువెళతాను అని హామీ ఇచ్చారు కచ్చితంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఆదివాసులకు న్యాయం చేస్తాం ఇంచార్జ్ మంత్రి సీతక్క అని స్పష్టమైన హామీ ఇచ్చారు


# మురికి కాలువలను శుభ్రపరచాలని, విద్యుత్ దీపాలను అమర్చాలని వినతిపత్రం అందజేత

## : సానుకూలంగా స్పందించిన కుబీర్ ఎంపీడీవో గంగాసాగర్ రెడ్డి:-



కుబీ ర్ ఎంపీడీవో గంగాసాగర్ రెడ్డినీ శాలువాతో సన్మానిస్తున్న SJWHRC ఉత్తర తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ సాప పండరి, గ్రామస్తులు

నిర్మల్ జిల్లా కుబీర్ జూన్ 4 అమృత్ తెలంగాణ కుబీర్ మండల కేంద్రంలో మురికి కాలువలను త్వరగా శుభ్రపరచాలని లేనియెడల గత సంవత్సరంలో మాదిరిగానే వరద నీరు నేరుగా వాగులోకి వెళ్లకుండా విట్టలేశ్వరం మందిరంలోకి,ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోకి, మేదరిళ్లలోకి ప్రవేశిస్తాయని అదే విధంగా గ్రామంలో అవసరమైన చోట్ల విద్యుత్ దీపాలను అమర్చాలని సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఉత్తర తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ సాప పండరి, కుబీర్ ఎంపీడీవో గంగాసాగర్ రెడ్డి,కి వినతి పత్రం అందజేయగా సానుకూలంగా స్పందించిన ఎంపీడీవో రెండు మూడు రోజులలో తప్పకుండా మురికి కాలువలను శుభ్రపరుస్తామని, విద్యుత్ దీపాలను అవసరమైన చోట్ల అమరుస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాదవ్ సంతోష పటేల్, అలికే దత్తాత్రి, సూది పీరాజి పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు



ఎంపీడీవో కు వినతి పత్రం అందజేసిన దృశ్యం

# నేడు కిష్టాపూర్ లో జరగబోయే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ మహోత్సవాన్ని జయప్రదం చేయండి.

## తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కే వెంకటస్వామి.

నిర్మల్ జిల్లాలోని లోకేశ్వరం జూన్ 4 అమృత్ తెలంగాణ లోకేశ్వరం మండలంలో గల కిష్టాపూర్ గ్రామంలో గురువారం రోజు ఉదయం 11 గంటలకు జరగబోయే ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత సర్వజనుల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ మహోత్సవము జరుగును ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విగ్రహ దాత డాక్టర్ దేవేందర్ రెడ్డి, ముధోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్, మాజీ ఎమ్మెల్యేలు విట్టల్ రెడ్డి, నారాయణరావు పటేల్, మాజీ జెడ్పీ చైర్మన్ లోలం శ్యాంసుందర్, లు హాజరవుతున్నారు ఈ కార్యక్రమానికి దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు తదితరులు అత్యధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు కే వెంకట స్వామి ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు.



తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు కే వెంకటస్వామి

# ఉరి వేసుకుని యువకుడి మృతి..

## భార్య రాదేమోనని మనస్థాపం చెంది ఆత్మహత్య... అన్యోన్యంగా ఉన్న భార్య భర్త...

## సంతానము లేకపోవడంతో గత కొన్ని రోజుల నుండి చిన్నచిన్న గొడవలతో భార్య భర్తల మధ్య మనస్పర్థలు...

నర్సాపూర్ జి జూన్ 4 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండలంలోని కుస్లి, గ్రామానికి చెందిన బొగడమీది గంగారం, 35 అనునతడికి గత 14 సంవత్సరాల క్రితం వెంకూరు గ్రామానికి చెందిన మీనాతో వివాహం జరిగినది. ఎంతో అన్యోన్యంగా ఉన్న భార్యాభర్తలు సంతానము లేకపోవడంతో భార్య భర్తల మధ్య మనస్పర్థలు రావడంతో చిన్న చిన్న గొడవలు జరగడంతో తన తల్లి గారి ఇంటికి వెళ్లి పోయి గత నెల రోజుల నుండి రాకపోవడంతో ఎన్నిసార్లు వెళ్లిన భార్య ఇంటికి రాకపోయేసరికి భార్య ఇక రాదేమొననే భేంగతో జీవితం పై విరక్తి చెంది మంగళవారం రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో తన ఇంట్లో గల ఫ్యానుకు ఉరి వేసుకొని మృతి చెందడం జరిగింది అని తన తండ్రి భోగడమీది గణపతి, బుధవారం ఉదయం పోలీస్ స్టేషన్, యందు దరఖాస్తు ఇవ్వగా ఎస్సై సాయికిరణ్, కేసు నమోదు చేసి విచారణ చేపట్టినారు.



ఉరి వేసుకుని మృతి చెందిన బొగోడమీద గంగారం ఫైల్ ఫోటో

# భైంసా పట్టణంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో ఫిర్యాదుల స్వీకరించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్.

అమృత్ తెలంగాణ భైంసా న్యూస్ బుధవారం భైంసా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి భైంసా సబ్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించి వెంటనే పిర్యాదు దారుల ముందే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ల ద్వారా బాధితులకు చట్టపరంగా అందాల్సిన సహాయాన్ని అందిస్తూ వారి సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. షి టీమ్ సిబ్బంది తో కొన్ని కుటుంబ కలహాల కేసులలో ఇరు పార్టీ వారికి కౌన్సెలింగ్ ఇవ్వటం జరిగింది. భైంసా పట్టణానికి చెందిన భార్య భర్త గత కొద్ది కాలంగా కుటుంబ కలహాల వల్ల కొంతకాలంగా దూరంగా ఉంటున్నారు, షీ టీం సిబ్బంది వారికి రెండుసార్లు కౌన్సిలింగ్ ఇవ్వడం ద్వారా వారిరువురి మధ్య మనస్పర్థలు దూరమై ఈరోజు ఏకమయ్యారు ఇలా భైంసా లో షి టీమ్ సిబ్బంది ద్వారా కౌన్సిలింగ్ తో కుటుంబాలు నిలబడుతున్నాయని మేము నిర్మల్ గాక రావటానికి కష్టం గా ఉండటాన్ని ఎస్పీ అర్థం చేసుకుని భైంసా కౌన్సిలింగ్ ఇవ్వటం గురించి పిర్యాదు దారులు చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గ్రీవెన్స్ లో వచ్చిన ఫిర్యాదులను ఇప్పటి వరకు ఎన్ని పరిష్కారం అయ్యాయో మరియు పెండింగ్ పిర్యాదుల పురోగతిని గురించి భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్ ఐపిఎస్ తో చర్చించటం జరిగింది. ఈ కార్యక్రమం లో అవినాష్ కుమార్ ఐపిఎస్, ఇన్స్పెక్టర్ లు గోపినాథ్, నైలు, మల్లేష్ , డి.ఎన్.బి ఇన్స్పెక్టర్ సమ్మయ్య,ఎస్సై లు శ్రీనివాస్,శంకర్,మహిళా ఎస్ఐ పెర్సిస్ షి టీమ్ సిబ్బంది, క్యాంప్ ఇన్చార్జి రఘువీర్ పాల్గొన్నారు.




# అర్హులకు అందని ఇందిరమ్మ ఇండ్లు ..

తాడ్వాయి :అమృత్ తెలంగాణ: ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన పేదలకు అందడం లేదని, నార్లాపూర్ గ్రామ ప్రజలు, మహిళా సంఘాల నేతలు, యూత్ నాయకులు బుధవారం ఆందోళన చేశారు. “ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో భారీ అవకతవకలు, పైసల్ ఇచ్చినోళ్లకే ఇందిరమ్మ ఇల్లు, డబ్బులు ఇచ్చిన వారికి ఇండ్ల పట్టాలు ఇస్తామంటున్న కాంగ్రెస్ నాయకులు” అనే బ్యానర్ తో నార్లాపూర్ గ్రామపంచాయతీ ముందు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పంచాయతీ కార్యదర్శికి, అన్హరులకు ఇండ్లు ఇచ్చారని, అవి క్యాన్సల్ చేసి మళ్లీ క్షేత్రస్థాయిలో ఉన్నత స్థాయి అధికారులు పరిశీలించి పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని వినతిపత్రం అందజేశారు. అనంతరం యూత్ నాయకులు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయానికి వచ్చి, ఎంపీడీవో సుమన వాణి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇండ్లు లేని వారు ఆశతో ఎదురు చూస్తుంటే, ఇప్పటికే ఇండ్లున్నవారికి మళ్లీ ఇండ్లు రావడం ఎంత వరకు న్యాయమో అని ప్రశ్నించారు. మంత్రిగారు నిరుపేదలకే మొదటి ప్రాధాన్యత ఇస్తామని పదేపదే చెప్పారని, కానీ ఇండ్లున్నవారికి, పొలాలు ఉన్నవారికి, అన్హరులకు ఇండ్లు వచ్చాయని వారు మండిపడ్డారు. శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో ఉంటూ అనేక కుటుంబాల వారు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అర్హులను అణగదొక్కి వారి అనుచరులకు, డబ్బులు ఇచ్చిన వాళ్ళకు ఇందిరమ్మ ఇండ్లు వచ్చాయని ఆవేదన చెందారు. ఇందుకు “కాంగ్రెస్ కార్యకర్తలు సభ్యులుగా ఉన్న ఇందిరమ్మ కమిటీ”లు సంపూర్ణంగా సహకరించాయన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి ఇందిరమ్మ ఇండ్లపై క్షేత్రస్థాయిలో పరిశీలించి ఇల్లు లేని వారికి ఇండ్లు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు.



# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ

## RSETI ఆద్వర్యం లో కుట్టు శిక్షణా మహిళకు సర్టిఫికెట్లు అందజేత భూ భారతి రెవెన్యు సదస్సులను పరిశీలన

## జిల్లా పాలనాధికారి రాజర్షి షా బజార్ హత్నూర్ మండలం పిప్రి, టెంభి, అనంతపురం గ్రామాలలో జిల్లా పాలనాధికారి రాజర్షి షా పర్యటించారు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : ఈ సందర్భంగా ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం లో భాగంగా పిప్రి గ్రామం లో రెండు ఇళ్ళ నిర్మాణానికి భూమిపూజ చేశారు మొత్తం 17 ఇండ్లు మంజూరు కావడం జరిగిందనీ అన్నారు. అనంతరం లబ్దిదారుల తో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేద వారికి సొంత ఇంటి నిర్మాణం పథకంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు నిర్మించాలన్న ధ్రుఢ సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. భూమిపూజ చేసుకున్న తరువాత వెంటనే నిర్మాణ పనులు చేపట్టాలని, మధ్యలో పనులు ఆపకుండా నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అన్నారు. విడతల వారిగా డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇళ్లు రానివారికి తప్పకుండా వస్తాయని ఎవరూ కూడా ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు. ప్రోసిడింగ్ కాపీలు మంజూరు చేసి బేస్మెంట్ లెవెల్ పూర్తిచేసిన అన్నిటికీ డబ్బులు వెంటనే ఇవ్వాలని సూచించారు, ఈ సందర్భంగా లబ్ధిదారులకు ఇళ్ళ మంజూరు పత్రాలు ప్రొసిడింగ్ కాపీలు అందజేశారు. అనంతరం ఆర్ యస్ ఈ టి ఐ ఆద్వర్యం లో నిర్వహించిన బజార్ హత్నూర్ మండలం pipri రైతువేధిక లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ లో భాగంగా ఉమెన్స్ టైలర్ శిక్షణా పొందిన 35 మందికి సర్టిఫికెట్లు అందజేసి, కిట్లు పంపిణి చేసి నేర్చుకున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ,మంచి బిజినెస్ ఏర్పాటుచేసుకుని ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. RSETIలు అంటే గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థలు. RSETI లను భారత ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాల చురుకైన సహకారంతో బ్యాంకులు నిర్వహిస్తాయి. నిరుద్యోగ సమస్యను తగ్గించడానికి గ్రామీణ బిపిఎల్ యువతకు అవసరమైన నైపుణ్య శిక్షణ నైపుణ్య పెంపును నిర్ధారించడానికి రూపొందించబడిన ప్రత్యేక సంస్థలు. వీటిని రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో బ్యాంకులు ప్రోత్సహించి నిర్వహిస్తాయి. RSETI భావన RUDSETI (గ్రామీణాభివృద్ధి మరియు స్వయం ఉపాధి శిక్షణ సంస్థ) పై ఆధారపడింది, భూ భారతి రెవెన్యూ సదస్సులను రైతులు వినియోగించుకోవాలని గ్రామ భూ సమస్యలకు నూతన భూ భారతి చట్టం ద్వారా అధికారులు సత్వర పరిష్కరిస్తారని, అందుకు ఈ సదస్సులను గ్రామప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతపురం గ్రామం లో అంగన్వాడి, గ్రామపంచాయితీ భవనాలు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరగా కలెక్టర్ స్పందించి తక్షణమే తదుపరి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి మోహన్ సింగ్, mro శ్యామ్ సుందర్, dm ఇండస్ట్రీ పద్మ భూషణ్, లీడీఎం ఉత్తం కుమార్, rseti డైరెక్టర్ మహ్మద్ గౌస్, తదితరులు పాల్గొన్నారు.



బుధవారం డిప్యూటి సీఎం దత్తత తీసుకున్న బజార్ హాత్నూర్ మండలం పీప్రి గ్రామం లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ చేసిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా

# వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలి -జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి: వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను . బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత శాఖల అధికారులతోకలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రజారోగ్య పరిరక్షణలో నిమగ్నమైన ప్రతి శాఖ సమన్వయంతో పని చేయాలని, బాధ్యతల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని ఉపేక్షించేది లేదన్నారు. మలేరియా, డెంగ్యూ వంటి సీజనల్ వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ప్రాధాన్యత గల ప్రాంతాల్లో డ్రెయిన్‌లు పూర్తిగా శుభ్రపరచాలని, నీటి నిల్వలు ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. శానిటేషన్ కార్యక్రమాల్లో పాల్గొనే కార్మికులకు కనీస వేతనం చెల్లించాలని, పని ప్రమాణానికి అనుగుణంగా సౌకర్యాలు కల్పించాలని సూచించారు. మలేరియా దోమల నియంత్రణకు ఆయిల్ బాల్స్ స్ప్రే చేయాలనీ ఆదేశించారు.గ్రామ, వార్డు వలంటీర్లు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంల ద్వారా ప్రజల్లో శుభ్రతపై అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. రానున్న వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అలాగే పాఠశాలలు, హాస్టళ్లు, ఆంగన్‌వాడీ కేంద్రాల పునః ప్రారంభానికి అవసరమైన ఏర్పాట్లు, బడి బాట కార్యక్రమం, చిన్న మరమ్మత్తులు, యూనిఫాం కుట్టింపు, పాఠ్యపుస్తకాల పంపిణీ వంటి అంశాలపై మండలాల వారీగా చర్చించారు. వనమహోత్సవంలో భాగంగా మొక్కల నాటేందుకు చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, జడ్పీ సిఈఓ గోవింద్, డిఆర్డిఓ విజయలక్ష్మి, డిపిఓ శ్రీనివాస్, డిఈఓ రామారావు, సంక్షేమ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా పాలనాధికారి అభిలాష అభినవ్

# ప్రజల భూ సమస్యల పరిష్కారమే లక్ష్యం: భూ భారతి గ్రామ రెవెన్యూ సదస్సుల్లో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి చట్టం ద్వారా ప్రజల భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలన్నదే లక్ష్యమని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. బుధవారం రోజున లోకేశ్వరం మండలంలోని పొట్టపల్లి (బి), నర్సాపూర్ (జి) మండలంలోని బూరుగుపల్లి (కె) గ్రామాల్లో నిర్వహించిన భూ భారతి గ్రామ రెవెన్యూ సదస్సుల్లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులు ఎదుర్కొంటున్న భూ సంబంధిత సమస్యలను పరిష్కరించేందుకు భూ భారతి చట్టాన్ని రూపొందించడం జరిగిందని తెలిపారు. గ్రామస్తులు అందరూ రెవెన్యూ సదస్సుల్లో పాల్గొని తమ భూ సమస్యల వివరాలను అధికారులకు తెలియజేయాలని సూచించారు. పొట్ట పల్లి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ ప్రత్యక్షంగా రైతులను కలసి వారి భూ సమస్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తుల వివరాలు పరిశీలించి అధికారులకు కలెక్టర్ సూచనలు చేశారు. అనంతరం బూరుగుపల్లి (కె) గ్రామానికి వెళ్లిన కలెక్టర్ అక్కడ జరిగిన రెవెన్యూ సదస్సులో మాట్లాడుతూ, ఏండ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలు భూ భారతి చట్టం ద్వారా పరిష్కారం పొందనున్నాయి తెలిపారు. జూన్ 3 నుండి 20వ తేదీ వరకు రెండో విడత భూ భారతి సదస్సులు జరుగనున్నాయని తెలిపారు. గ్రామ సదస్సుల్లో ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత రిజిస్టర్లలో ఖచ్చితంగా నమోదు చేయాలని అధికారులకు సూచించారు. ఇంతకుముందు కలెక్టర్ సమీపంలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. పాఠశాలలు ప్రారంభానికి ముందే విద్యార్థులకు అవసరమైన అన్నీ మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, తాహసిల్దార్లు సర్వరాజ్, శ్రీకాంత్, అధికారులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



# మాదకద్రవ్యాల నిర్మూలనపై విస్తృత ప్రచారం చేయాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : నిర్మల్ జిల్లా మాదకద్రవ్యాల రహిత జిల్లాగా మారే దిశగా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలోని తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందాలు మరింత ప్రభావవంతంగా ప్రచారం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయ ఆవరణలో మాదకద్రవ్యాల నిర్మూలన, బాల కార్మిక నిర్మూలన, బాల్య వివాహాల నియంత్రణ, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ చట్టాలపై ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు ఏర్పాటు చేసిన ప్రగతిరథం – ప్రజా చైతన్యం, ప్రచార రథయాత్ర వాహనాన్ని ఆమె జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల కారణంగా యువత భవిష్యత్తు అంధకారంలో నిత్యం నాశనమవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. జూన్ 2న మాదకద్రవ్యాల రహిత నిర్మల్ జిల్లా స్థాపన కార్యక్రమాన్ని చేపట్టిన నేపథ్యంలో నెల రోజుల పాటు జిల్లావ్యాప్తంగా పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలను గ్రామస్థాయిలోనూ స్పష్టంగా తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం, వయోవృద్ధుల హక్కులు, బాల్యవివాహాల నివారణ, బాల కార్మిక నిషేధం, సీజనల్ వ్యాధుల నియంత్రణ, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై ప్రజల్లో చైతన్యం కలిగించేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని కళాకారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి ఇ. విష్ణువర్ధన్, కళాకారులు సుదర్శన్, నాగరాజు, రఘునాథ్, లక్ష్మణ్, సుదర్శన్, మాధవి, తదితరులు పాల్గొన్నారు.



జెండా ఊపి ప్రారంభిస్తున్న జిల్లా పాలన అధికారి అభిలాష అభినవ్

# పాఠశాలకు బోరు మోటారు అందించిన పూర్వ విద్యార్థులు

నవాబు పేటఅమృత్ తెలంగాణ: మండల పరిధిలోని లింగం పల్లి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2006-07 సంవత్సరంలో చదువు పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు గోపాల్ జగతయ్య, శ్రీకాంత్ రెడ్డి, అంజయ్య, శ్రీనివాస్, వెంకటేష్, యాదయ్య, రాజు, రామస్వామి, పాండు, రామకృష్ణ , మణి కృష్ణ, శివ కుమార్, మల్లేష్ చంద్రకాంత్ ,అర్చన, సువర్ణ, జ్యోతి, సుమతమ్మ, భాగ్య, స్వాతి, స్వప్నలతో పాటు మిగతా నలబై మంది పూర్వ విద్యార్థులు తమకు తోచిన విధంగా డబ్బులు జతచేసి పాఠశాల విద్యార్థులకు మంచి నీటి ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న 30000 ముప్పైవేల రూపాయలు అందజేసి బోరు మోటారు కొనుగోలు చేసి పాఠశాల యాజమాన్యానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శాలువా చారి ఉపాధ్యాయ బృందం జయరాజ్ రతన్ సింగ్, చైర్మన్ లక్ష్మమ్మ, నాయకులు సుధాకర్ రెడ్డి, రాఘవ రెడ్డి, యాదగిరి, దుబాయ్ రాము, నవీన్, ఇస్తారయ్య, హన్మంతు, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.



# నాణ్యమైన విత్తనాలు రైతులకు నేస్తం

నవాబు పేట :అమృత్ తెలంగాణ: నాణ్యమైన విత్తనాలు రైతులకు ఎంతో మేలు చేస్తాయని మార్కెట్ యార్డు చైర్మన్ హరలింగం వ్యవసాయ శాస్త్రవేత్త రాధిక అన్నారు. మంగళవారం మండల కేంద్రము లోని రైతు వేధికలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం ద్వారా వ్యవసాయ శాఖ, ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ద్వారా స్థానిక వ్యవసాయ పరిశోధన స్థానం నుండి తయారు చేయబడిన వరి పచ్చజొన్న కంది రకాలను ప్రతి ఒక్క రెవెన్యూ గ్రామంలో ఒక్కరూ చొప్పున అభ్యుదయ రైతులను గుర్తించి వారికి నాణ్యమైన విత్తనాలు అందజేశారు.రైతులు నాణ్యమైన వరి పచ్చ జొన్న, కంది విత్తనాలను ఎంపిక చేసుకొని అధిక దిగుబడులు సాధించాలని జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం సీనియర్ శాస్త్రవేత్త రాధిక సూచించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి జహీర్ అక్తర్ మండల వ్యవసాయ అధికారి కృష్ణ కిషోర్ మండల అధ్యక్షుడు రాంచంద్రయ్య నవాజ్ రెడ్డి మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ తులసి రాం నాయక్ ఏఈఓ లు బి ఆనంద్ ఎం ఆనంద్ మౌనిక కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీహరి గోపాల్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# దీర్ఘకాలంగా సీఎంఆర్ ధాన్యాన్ని సమర్పించని రైస్ మిల్లర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.



మాట్లాడుతున్న జిల్లా పాలన అధికారి అభిలాష అభినవ్

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వానికి చెందే సీఎంఆర్ (కస్టమర్ మిల్లింగ్ రైస్) ధాన్యాన్ని దీర్ఘకాలంగా సమర్పించని రైస్ మిల్లర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాంటి బకాయిదారులైన మిల్లర్లపై రెవెన్యూ రికవరీ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఇప్పటికే కొంతమంది మిల్లర్లకు నోటీసులు జారీ చేసి, వారి ఆస్తులను గుర్తించి బ్లాక్ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఇంకా బకాయిలు ఉన్న మిల్లర్లను గుర్తించి, వారి ఆస్తులను బ్లాక్ చేయడంతో పాటు, బహిరంగ వేలం ద్వారా విక్రయించాల్సిందిగా సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి మిల్లర్లకు బ్యాంకులు ఎటువంటి రుణాలు మంజూరు చేయకూడదని స్పష్టం చేశారు అలాగే మండల స్థాయిలో విత్తనాలదుకాణాలపై నిరంతర తనిఖీలు నిర్వహించాలని, నకిలీ విత్తనాల నిర్మూలనకు కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీవోలు రత్న కళ్యాణి, కోమల్ రెడ్డి,తహసీల్దార్లు, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామ రెవెన్యూ సదస్సులకు హాజరయ్యే రైతులకు ఇబ్బందులు కలిగించవద్దని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : సామాజిక మాధ్యమాలలో వైరల్ గా మారిన గ్రామ రెవెన్యూ సదస్సులకు సంబంధించిన వీడియో జిల్లా యంత్రాంగం సీరియస్ గా తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ సదస్సులో రైతుపై దురుసుగా ప్రవర్తించిన ఏఎస్సైను పోలీస్ శాఖ తరపున సస్పెండ్ జరిగింది. తదుపరి విచారణ కొనసాగుతుందని తెలిపారు. రెవెన్యూ సదస్సులకు హాజరయ్యే ప్రజలకు అధికారులంతా సహకారం అందించాలని సూచించారు. భూ సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి నూతన చట్టాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సులు రెండో దశలో భాగంగా ఈ నెల 03 నుంచి 20 వ తేదీ వరకు అన్ని మండలాలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే 36 రెవెన్యూ గ్రామాలలో 1000 కి పైగా సమస్యలకు సంబంధించి దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు ప్రజలంతా రెవెన్యూ సదస్సులలో తమ భూ సమస్యల దరఖాస్తులను సమర్పించి, పరిష్కరించుకోవాలని కలెక్టర్ కోరారు.



మాట్లాడుతున్న జిల్లా పాలన అధికారి అభిలాష అభినవ్

# బాధిత కుటుంబానికి పరామర్శ..!

మల్హర్ రావు:అమృత్ తెలంగాణ: మండలంలోని కోయ్యుర్ గ్రామానికి అబ్రహం పాస్టర్ భార్య సుశిరేక ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. బాధిత కుటుంబాన్ని బుధవారం కాంగ్రెస్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి అయిత రాజిరెడ్డి, జిల్లా ఎస్టీసెల్ ప్రధాన కార్యదర్శి లకావత్ నవేందర్ పరమర్శించి, ఓదార్చారు. మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. మృతురాలు చిత్రపటానికి నివాళులర్పించి, ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బాపురెడ్డి, శంకర్, మహేందర్ రెడ్డి, కొండ సాగర్, పావిరాల లక్ష్మన్ పాల్గొన్నారు.



# మారని మల్లారం ఇసుక క్వారీ లారీల తీరు.!

మల్హర్ రావు. :అమృత్ తెలంగాణ: మండలంలోని మల్లారం ఇసుక క్వారీలో ఇసుకను రవాణా చేస్తున్న లారీల తీరు మారడం లేదు.వందలాది లారీలు రోడ్డుపై పార్కింగ్ చేయడంతో తాడిచెర్ల నుంచి కొయ్యూర్ ప్రయాణించే ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం లోడింగ్ కోసం డీడీలు తీయడమే కాకుండా త్వరగా లోడింగ్ లైన్లో ఉండకుండా తాము లోడింగ్ కోసం ఇసుక క్వారీ నిర్వహకుడికి రూ.2 వేల నుంచి రూ.3 వేలు అదనంగా ఇస్తున్నామని లారీల డ్రైవర్స్,యజమానులు వాపోతున్నారు.క్వారీ నిర్వాహకుడు లారీ డ్రైవర్ల వద్ద లంచాలు వసూలు చేస్తున్న టిఎండిసి అధికారులు మమూళ్ళమత్తులో జోగుతున్నారే తప్పా క్వారీ నిర్వాహకుడుపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

ట్రాఫిక్ జామ్

తీవ్రమైన ట్రాఫిక్ సమస్యతో మండల ప్రజలు ఇబ్బందులు పడుతున్నా, లారీల వేగానికి ప్రయాణికులు ప్రమాదాల బారిన పడుతున్నా ఇసుక క్వారీ నిర్వాహకుల తీరు ఏ మాత్రం మారడం లేదు.. మరి కాస్త జోరును పెంచి వందల సంఖ్యలో ఇసుక లారీలను తరలిస్తూ ప్రజారవాణకు తీవ్ర ఆటంకం కలిగిస్తున్నారు.మల్లారం ఇసుక క్వారీ నుండి మితిమీరిన వేగంతో దూసుకు వస్తున్న లారీలను చూసి ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. రోడ్డుకు ఇరువైపులా లారీలు వస్తుండడంతో సురక్షితంగా గమ్యస్థానాలకు చేరగలమా అని హడలిపోతున్నారు. ఇసుక క్వారీల వద్ద లారీల నిర్వహణకు పార్కింగ్ స్థలాన్ని ప్రత్యేకంగా కేటాయించినట్లు రికార్డుల్లో పేర్కొంటున్న క్వారీ నిర్వాహకులు వాస్తవంలో ఆ నిబంధనను పాటించకుండా మాల్లారం-కోయ్యూర్ ప్రధాన రహదారిపై పదుల సంఖ్యలో లారీలను నిలపడం మూలంగా తీవ్రమైన ట్రాఫిక్ సమస్య ఉత్పన్నమవుతుంది. వన్ వే నుంచి రాకపోకలు కొనసాగిద్దామనుకున్నా రెండో వైపు నుండి కూడా లారీలు వస్తుండడం వల్ల ఆటోల్లో ద్విచక్ర వాహనాలపై కార్లలో ప్రయాణిస్తున్న సామాన్యులు లారీల మధ్య బిక్కుబిక్కుమంటూ ప్రయాణాన్ని కొనసాగించాల్సి వస్తుంది. ఒక్కోసారి ఇసుక లారీల వల్ల గంటల తరబడి ట్రాఫిక్ చిక్కుకుపోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పలు అవసరాల నిమిత్తం మండల కేంద్రమైన తాడిచెర్లకు వెళ్లి రావాలన్నా, ఆరోగ్య అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రికి వెళ్లలన్నా ఇసుక లారీల వల్ల సకాలంలో చేరుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లారీల వల్ల ప్రజలు ఎన్ని ఇబ్బందులు పడుతున్న టిడిఎంసి, స్థానిక రెవెన్యూ అధికారులకు కనిపించకపోవడం విడ్డూరంగా ఉందని బహిరంగంగానే చర్చించుకోవడం గమనార్హం. ఇసుక క్వారీలకు అనుమతులను ఇచ్చేటప్పుడు లారీలను నిలుపుకునేందుకు ప్రత్యేకంగా పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేసుకున్నట్లు చూపించే క్వారీ నిర్వాహకులు ఆచరణలో ఇసుక క్వారీల వద్ద ఇసుకను డంపు చేసుకోవడంపై దృష్టి పెట్టి లారీలను ప్రధాన రహదారిపైనే నిలుపుతున్నారు. క్వారీలను పరిశీలించి నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్న క్వారీలపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాల్సిన సంబంధిత టిడిఎంసి,మైనింగ్, రెవెన్యూ అధికారులు అటువైపు చూడక పోవడం పలు విమర్శలకు తావిస్తుంది. ఇప్పటికైనా జిల్లాస్థాయి అధికారులు స్పందించి నిబంధ నిబంధనలు ఉల్లంఘిస్తూ ట్రాఫిక్ సమస్యలకు కారణం అవుతున్న క్వారీపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు



# ఉపాధ్యాయుల సర్దుబాటును వాయిదా వేయాలి..

భూపాలపల్లి :అమృత్ తెలంగాణ: ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియను వాయిదావేయాలనీ పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా అధ్యక్షులు రేగూరి సుభాకర్ రెడ్డి ,జిల్లా ప్రధాన కార్యదర్శి కుసునపు కిరణ్ కుమార్ లు కోరారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఐ డి ఓ సి కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారి ముద్దమల్ల రాజేందర్ ను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ పాఠశాలలో బలోపేతం చేయడానికి , విద్యార్థుల సంఖ్యను గణనీయంగా పెంచుకొనడం కొరకు ఈ వేసవి సెలవులలో అన్ని మేనేజ్మెంట్లలో పనిచేస్తున్నాయాన్నారు. ఉపాధ్యాయులకు రాష్ట్రం ,జిల్లా, మండల స్థాయి వరకు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేసి పాఠశాలల బలోపేతం కొరకు కృషి చేసిందని గుర్తు చేశారు. ఈ క్రమంలో ఒకవైపు బడిబాట షెడ్యూల్ ను ఈనెల ఆరో తారీకు నుండి , 19వ తారీకు వరకు ప్రకటించి, పాఠశాలలను బలోపేతం చేయండి అని రాష్ట్ర విద్యాశాఖ ఉత్తర్వులు ఇచ్చిందని తెలిపారు. ఉపాధ్యాయులను సర్దుబాటు చేసే ప్రక్రియ 13వ తారీకు లోపు పూర్తి చేయాలని మరొక ఉత్తర్వులను ఇచ్చి ఉ



పాధ్యాయులను, తల్లిదండ్రులను, విద్యార్థులను గందరగోళానికి గురి చేస్తుందని ఆరోపించారు. బడిబాట షెడ్యూలు పూర్తయి తేనే పాఠశాలల బలోపేతం కొరకు, పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచడం కొరకు ఎక్కువ అవకాశం ఉంటుందన్నారు. కావున పాఠశాల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని బడిబాట షెడ్యూల్ పూర్తయిన అనంతరం ,అడ్మిషన్ల ప్రక్రియ ముగిసిన అనంతరం మాత్రమే ఈ యొక్క ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియను చేపట్టాలని, అప్పటివరకు ఎలాంటి సర్దుబాటు ప్రక్రియ చేపట్టకుండా వాయిదా వేయాలని కోరారు గత విద్యా సంవత్సరంలో సర్దుబాటు చేసిన ఉపాధ్యాయులను డిప్యూటేషన్ మీద వేరువేరు పాఠశాలలోకి పంపించిన సందర్భంలో గత విద్యా సంవత్సరం పూర్తయినప్పటికీ,వారు చివరి రోజున తిరిగి వారి సొంత పాఠశాలల్లోకి చేరేలా ఉత్తర్వులు ఇవ్వలేదన్నారు. వారిని అదే పాఠశాలలో కొనసాగేలా సందేశాలు పంపడంతో, వారంతా అదే పాఠశాలలో కొనసాగుతున్నారు.. ఆయా పాఠశాలల్లోని విద్యార్థుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని గత సంవత్సరం డిప్యూటేషన్ మీద వెళ్లినటువంటి ఉపాధ్యాయులను రిలీవ్ చేస్తూ, వారిని వారి పూర్వపు పాఠశాలల్లో బడిబాట కార్యక్రమంలో పాల్గొని విద్యార్థుల ఎన్రోల్మెంట్ను పెంచడానికి కృషి చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కుసుమ కృష్ణమోహన్ మంత్రి లింగమూర్తి, భూపాలపల్లి మండల అధ్యక్షుడు కొండపర్తి హరిప్రసాద్ లతోపాటు తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పంచాయితీ రికార్డులకు భద్రత ఏది..?

తంగళ్ళపల్లి :అమృత్ తెలంగాణ: గ్రామపంచాయతీలో గ్రామానికి సంబంధించిన రికార్డులకు భద్రత లేకుండా పోయింది. తంగళ్ళపల్లి మండలం గండి లచ్చి పేట గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామానికి సంబంధించిన వివిధ రికార్డులు ఏళ్ల తరబడి ఉంటాయి. ఆ రికార్డులను భద్రపరిచేందుకు గ్రామపంచాయతీలో రెండు బీరువాలో ఏర్పాటు చేశారు. కానీ ఆ బీరువాలకు తలుపులు సరిగా లేక పోవడంతో రికార్డులకు భద్రత లేకుండా పోయింది. ఆ బీరువాలోకి ఎలుకలు చేరి రికార్డులను నామరూపాలు లేకుండా చేసే ప్రమాదం ఉంది. అంతేకాకుండా చెదలు పట్టే ప్రమాదం కూడా ఉంది. గ్రామపంచాయతీ రికార్డులు అంటే ఇంత నిర్లక్ష్యమా ? అంటు గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.



పంటకు మోతాదు మించి ఎరువులు వాడవద్దు

ఘనంగా జరిగిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు,వికాస కృషి సంకల్పు యోజన

రైతులు పండించే పంటలకు మోతాదుకు మించి ఎరువులు వాడవద్దని వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్లు రైతులకు సూచించారు.మండలంలోని జిల్లెల్ల గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలు,వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో బుధవారం రైతులతో, రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు శాస్త్రవేత్తలు వ్యవసాయ అధికారులు పలు సూచనలు చేశారు. పంటలకు సిఫారసు చేసిన మోతాదులోనే యూరియాను ఉపయోగించాలన్నారు.పచ్చిరొట్ట, ఎరువులు, వర్మి కంపోస్ట్, జీవన ఎరువులు, భూసార పరీక్ష ఫలితాలను బట్టి పంటకు ఎరువులన అందించాలన్నారు.

# నల్ల పోచమ్మ ఆలయ నిర్మాణానికి అంకురార్పణ..

భూపాలపల్లి:అమృత్ తెలంగాణ: భూపాలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో నల్ల పోచమ్మ ఆలయ నిర్మాణానికి బుధవారం అంకురార్పణ చేశారు. పంబాల పూజారి రౌతు కిషోర్ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు ఎస్సీ కాలనీ సమీపంలో పాత స్థలాన్ని మరోసారి గుర్తించి, పసుపు కుంకుమ సమర్పించి కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి ఇదే గ్రామానికి చెందిన బైరెడ్డి వెంకట్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, సురేందర్ రెడ్డిలు దాతలుగా ముందుకు రావడం జరిగింద న్నారు. ఇందులో భాగంగా నేడు స్థలాన్ని గుర్తించడం జరిగిందని తెలిపారు.



ఈనెల 11న ఉదయం 7 గంటలకు ఆలయ నిర్మాణానికి ముగ్గు పోయడం జరుగుతుందని కావున గ్రామ మహిళలు పసుపు కుంకుమ కొబ్బరికాయలతో అధిక సంఖ్యలో హాజరై పూజలో పాల్గొని విజయవంత చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పెరుమాండ్ల రాజేశ్వర్, గట్టు మహేందర్, బిరుదు రాములు, వడ్లకొండ నాగరాజు, ఎర్రం సతీష్ కుమార్, పెరుమాండ్ల నవీన్,కన్నూరి కుమార స్వామి,కత్తి తిరుపతి, ముక్కెర రాజు, పైతరి సదయ్య, గాజుల వెంకటస్వామి, సుంకరి ప్రమోద్, గట్టు రమేష్, తోడేటి విజేందర్, కసుబోజుల రమేష్,పబ్బ రాజు పాల్గొన్నారు.

# అందాల రాశి ఇన్ని ఆఫర్లు వద్దనుకుందా..?



ఢిల్లీ భామ రాశి ఖన్నా కెరీర్ మొదలు పెట్టింది హిందీ సినిమాలతోనే అయినా ఆమెని ఆదరించింది మాత్రం సౌత్ ఆడియన్స్ అని చెప్పొచ్చు. ముఖ్యంగా తెలుగు ఆడియన్స్ ఆమెను హీరోయిన్ గా గుర్తింపు ఇచ్చారు. మనం సినిమాలో ఏదో ఒక చిన్న పాత్ర చేసిన ఆమెను అవసరాల శ్రీనివాస్ ఊహలు గుసగుసలాడే సినిమాలో హీరోయిన్ గా చేశాడు. అంతకుముందే మద్రాస్ కేఫ్ సినిమాలో నటించింది రాశి ఖన్నా. కెరీర్ లో ఏ సినిమా సక్సెస్ అవుతుందో ఏ సినిమా ఫెయిల్ అవుతుందో చెప్పడం కష్టం.అయితే ముందు జడ్జ్ చేసి కొన్ని సినిమాల్లో తన పాత్ర నచ్చక చేయనని చెప్పేసిందట రాశి ఖన్నా. విచిత్రం ఏంటంటే అందులో చాలా సినిమాలు హిట్ అయినవి ఉండటమే.. రాశి ఖన్నా వదిలేసిన సినిమాలు కొన్ని హిట్ గా నిలిచాయి. అందులో మారుతి డైరెక్షన్ లో వచ్చిన మహానుభావుడు. శర్వానంద్ హీరోగా చేసిన ఈ సినిమాలో రాశి ఖన్నా పాత్ర నచ్చక సినిమా చేయనందట ఆ ఛాన్స్ మెహ్రీన్ కి వెళ్లింది. ఆమె ఖాతాలో ఒక మంచి హిట్ నిలిచింది. ఇదే కాదు 2 సినిమాలో హనీ పాత్రకి కూడా ముందు రాశి ఖన్నానే అనుకున్నాడట డైరెక్టర్ అనీల్ రావిపుడి. కానీ రాశికి ఆ క్యారెక్టర్ కూడా నచ్చలేదట. అలా అమ్మడు ఆ ఛాన్స్ కూడా వదులుకుంది. రాశి ఖన్నా మిస్ చేసుకున్న సూపర్ హిట్ సినిమాల్లో ఒకటి గీతా గోవిందం. విజయ్ దేవరకొండ రష్మిక జంటగా నటించిన ఆ సినిమా 100 కోట్లని కలెక్ట్ చేసింది. ఆ సినిమాలో రష్మికకు ముందు రాశికి ఆఫర్ వచ్చిందట. కానీ ఆమె వేరే సినిమాలతో బిజీగా ఉండటం వల్ల గీతా గోవిందం మిస్ చేసుకుందట. అలా రష్మికకు ఓ సూపర్ హిట్ దొరికేసింది. బెల్లంకొండ శ్రీనివాస్ రాక్షసుడు సినిమాలో కూడా అనుపమకు ముందు ఆఫర్ రాశికే రాగా ఆమె ఏవో కారణాల వల్ల కాదన్నదని తెలుస్తుంది. మజిలీ సినిమాలో దివ్యాన్ష కౌశిక్ నటించిన పాత్రకు రాశి ఖన్నాని అడిగారట. కానీ ఆ పాత్ర రాశి ఖన్నా చేయనని చెప్పిందట. తమిళంలో శింబు హీరోగా చేసిన మానాడులో హీరోయిన్ గా కూడా ఆమె ఛాన్స్ మిస్ చేసుకుంది.

# అందరూ నా పనైపోయిందనుకున్నారు: సేతుపతి


విజయ్ సేతుపతి హీరోగా నటించిన సినిమాలు మాత్రం ఫ్లాపులుగా నిలవడంతో అందరూ హీరోగా ఇక సేతుపతి పనైపోయిందనుకున్నారు. ప్రస్తుతం పలు ప్రాజెక్టులతో బిజీగా ఉన్న విజయ్ సేతుపతి మహారాజా సినిమాకు ముందు హీరోగా చేసిన సినిమాలన్నీ బాక్సాఫీస్ వద్ద బోల్తా కొడుతూనే వచ్చాయి. విడుదల1, విడుదల2కు పేరైతే వచ్చింది కానీ కమర్షియల్ గా మాత్రం ఆ రెండు సినిమాలు పెద్దగా సక్సెస్ అవలేదు. కానీ సేతుపతి విలన్ గా చేసిన సినిమాలు మాత్రం మంచి ఆదరణ పొందాయి. విజయ్ సేతుపతి హీరోగా నటించిన సినిమాలు మాత్రం ఫ్లాపులుగా నిలవడంతో అందరూ హీరోగా ఇక సేతుపతి పనైపోయిందనుకున్నారు. అలాంటి టైమ్ లో సేతుపతి కెరీర్ లో 50వ సినిమాగా వచ్చిన మహారాజా సినిమా బ్లాక్ బస్టర్ గా నిలిచింది. సేతుపతి కెరీర్ లోనే మహారాజా మైల్ స్టోన్ మూవీ అయిపోయింది. కెరీర్ ముగిసిందనే టైమ్ కు మహారాజా సినిమా తనను మళ్లీ నిలబెట్టిందని రీసెంట్ గా సేతుపతి ఓ వేడుకలో తెలిపారు. స్టార్ బోల్డ్ ట్రీట్ ఓ అవార్డు ఫంక్షన్ లో మహా



రాజా మూవీకి బెస్ట్ యాక్టర్ అవార్డు రాగా, అవార్డు తీసుకున్న తర్వాత సేతుపతి ఈ మూవీ గురించి మాట్లాడి తన సంతోషాన్ని పంచుకున్నారు. 2-3 ఏళ్లుగా తన నుంచి వచ్చిన సినిమాలేవీ బాగా ఆడలేదని, సరైన టైమ్ లో వచ్చిన మహారాజా తనను నిజంగానే మహారాజాను చేసిందని, ఈ మూవీకి ఇన్ని ప్రశంసలొస్తాయని ఊహించలేదని, చైనాలో ఎక్కువ కలెక్షన్స్ సాధించిన చిత్రంగా మహారాజా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. ఈ సినిమాలో ఎలాంటి సాంగ్స్, అనవసరమైన ఫైట్స్ లేకుండా కేవలం కథతోనే మహారాజా సినిమాను నడిపించాడు డైరెక్టర్ నిథిలన్. కథతో పాటూ సేతుపతి తన నటన, స్క్రీన్ ప్రెజెన్స్ తో సినిమాను నెక్ట్స్ లెవెల్ కు తీసుకెళ్లాడు. తమిళంలోనే కాకుండా తెలుగులో కూడా మహారాజా సినిమాకు మంచి కలెక్షన్లు వచ్చాయి. ఇదిలా ఉంటే విజయ్ సేతుపతి మహారాజా తర్వాత కథల ఎంపికలో చాలా జాగ్రత్తగా ఉంటున్నారు. వచ్చిన కథలన్నీ ఒప్పుకోకుండా, బాగా నచ్చిన కథల్ని మాత్రమే సెలెక్ట్ చేసుకుంటున్నారు. కథ బాగుండి తన పాత్రకు ప్రాధాన్యత ఉన్న సినిమాల్నే ఎంచుకుని వాటిని మాత్రమే చేయాలని సేతుపతి నిర్ణయించుకున్నారట. ఇక మీదట రెగ్యులర్ గా ఉండే విలన్ పాత్రలకు కూడా సేతుపతి నో చెప్తాడని అంటున్నారు.

# శ్రీలీల మళ్లీ పుంజుకుంటుందిగా..!

కెరీర్ లో ఎంత తక్కువ టైం లో స్టార్ క్రేజ్ వచ్చిందో అంతే త్వరగా డౌన్ ఫాల్ అయ్యింది శ్రీలీల. కొద్దిపాటి గ్యాప్ తో మళ్లీ శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటుంది. పెళ్లిసందడి సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన శ్రీలీల మాస్ మహరాజ్ రవితేజ ధమాకాతో సూపర్ హిట్ అందుకుంది. ఆ సినిమా తర్వాత అమ్మడు వరుస సినిమా ఛాన్స్ లు అందుకుంది. ఐతే చేయడానికి అరడజను సినిమాల దాకా చేసినా అందులో భగవంత్ కేసరి, గుంటూరు కారం తప్ప మిగతా సినిమాలన్నీ కూడా డిజప్పాయింట్ చేశాయి. కెరీర్ లో ఎంత తక్కువ టైం లో స్టార్ క్రేజ్ వచ్చిందో అంతే త్వరగా డౌన్ ఫాల్ అయ్యింది శ్రీలీల. కొద్దిపాటి గ్యాప్ తో మళ్లీ శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటుంది. స్టార్ బోల్డ్ ట్రీట్ ప్రస్తుతం రవితేజతో మాస్ జాతర సినిమా



చేస్తున్న శ్రీలీల నితిన్ రాబిన్ హుడ్ తో ఈ మంత్ ఎండ్ రాబోతుంది. ఈ సినిమాలతో పాటుగా అమ్మడు లేటెస్ట్ గా మరో లక్కీ ఛాన్స్ కొట్టేసిందని తెలుస్తుంది. ఇప్పటికే తెలుగుతో పాటు హిందీలో కార్తీక్ ఆర్యన్ తో ఒక సినిమా చేస్తుంది అమ్మడు. కోలీవుడ్ లో కూడా శివ కార్తికేయన్ తో పరాశక్తి సినిమాలో అవకాశం దక్కించుకుంది. వీటితో పాటు మళ్లీ తెలుగు స్టార్ ఛాన్స్ లు వరుస కడుతున్నాయి. ఈ సినిమాలతో మళ్లీ శ్రీలీల పుంజుకుంటుందని చెప్పొచ్చు. శ్రీలీల డ్యాన్స్ సినిమాలకు అడ్వాంటేజ్ అవుతుంది. ఆమె ఉంటే మ్యూజిక్ అదిరిపోతుంది.




# ఇస్మార్ట్ బ్యూటీ.. ఇచ్చి పడేస్తుంది..!



గ్లామర్ ఫీల్డ్ లో గెలవాలంటే వారికి తోచినట్టు కాదు ప్రేక్షకులకు నచ్చినట్టు ఉండాల్సి ఉంటుంది. ఎప్పుడూ కేవలం నటనతోనే ఆదరిస్తానంటే ఒప్పుకోరు హీరోయిన్ అన్నాక గ్లామర్ యాంగిల్ కూడా చూపించాల్సిందే. ఇప్పుడొస్తున్న భామల్లో అలా ఫిక్స్ అయి వచ్చే వారే ఎక్కువమంది ఉన్నారు. వారిలో ఇస్మార్ట్ బ్యూటీ నభా నటేష్ ఒకరు. సుధీర్ బాబు సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన నభా మొదటి సినిమాతోనే తనలో నటిని పరిచయం చేసి మెప్పించింది. ఇక పూరీ చేతిలో పడ్డాక అమ్మడి ఫేట్ మారిపోయింది. ఇస్మార్ట్ శంకర్ సినిమాలో ఊర మాస్ పాత్రలో నభా నటేష్ అదరగొట్టేసింది. ఆ సినిమాతో నభాకి రావాల్సిన క్రేజ్ వచ్చేసింది. అయితే అలా వచ్చిన ఆ పాపులారిటీని అమ్మడు సరిగా వాడుకోలేకపోయింది. యువ హీరోలతో సినిమాలైతే చేస్తుంది కానీ కథల సెలక్షన్స్ కుదరక అమ్మడు కెరీర్ లో డీలా పడ్డది. నితిన్ మాస్ట్రో తర్వాత చేతిలో సినిమాలేవి లేకపోయినా సోషల్ మీడియాలో రకరకాల ఫోటో షూట్స్ తో మెప్పిస్తుంది నభా నటేష్. క్రిస్ మస్ సందర్భంగా నభా నటేష్ మరోసారి తన లేటెస్ట్ ఫోటో షూట్ తో రెచ్చిపోయింది. తొడల అందాలు కనిపించేలా అమ్మడు చేస్తున్న ఈ గ్లామర్ షో సోషల్ మీడియాలో అమ్మడి మైలేజ్ కి మంచి హైప్ ఇస్తున్నాయని చెప్పొచ్చు.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com